మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

• ఉత్తరాఖండ్‌లో కార్ల వాషింగ్‌పై నిషేధం
• ప్రజ్వల్ రేవణ్ణపై బ్లూ కార్నర్ నోటీస్ జారీ
• తడబడ్డ కంగన.. సొంత పార్టీ నేతపైనే విమర్శ
• నేనూ బెత్తం దెబ్బలు తిన్నవాడినే: సీజేఐ
• అమెరికాలో కొవిడ్ కొత్త వేరియెంట్ 'ఫ్లర్ట్'
..లోపలి పేజీల్లో

సోమవారం MONDAY 6.5.2024
కరీంనగర్ KARIMNAGAR
పేజీలు: 14 Pages: 14
సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 312 ‖ వెల (Price) రూ.6.50

సోమవారం, సూర్యోదయం: 5-47, సూర్యాస్తమయం: 6-38. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి పగలు 2-40 వరకు. నక్షత్రం: రేవతి సాయంత్రం 5-42 వరకు. వర్జ్యం: ఉదయం 6-52 నుంచి ఉదయం 8-18 వరకు. రాహుకాలం: ఉదయం 7-23 నుంచి ఉదయం 8-59 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-53 నుంచి సాయంత్రం 5-44 వరకు. అమృతకాలం: పగలు 3-31 నుంచి సాయంత్రం 4-58 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline




# 2500లూ ఇచ్చేసినం!

## మహిళలకు ఇచ్చిన హామీ నెరవేర్చినం: ఇది రాహుల్ మాట

### గ్యారెంటీలపై కాంగ్రెస్ నయవంచన

- 5 గ్యారెంటీలూ అమలైపోయాయన్న కాంగ్రెస్
- రైతు భరోసా చెల్లించామన్న సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలో కరెంట్ కోతలే లేవన్న డిప్యూటీ సీఎం
- నిరుద్యోగ భృతి హామీయే ఇవ్వలేదని వ్యాఖ్య
- రుణమాఫీ వందరోజుల్లో చేస్తామన్లేదన్న రేవూరి
- పూటకోసారి కాంగ్రెస్ నేతల నాలుక మడత
- ఇప్పుడు మహిళలకు హామీపై రాహుల్ ఝూట్
- నిర్మల్ సభలో రాష్ట్ర ప్రజల చెవిలో పువ్వులు
- 2500పై రాహుల్‌వి పచ్చి అబద్ధాలు: కేటీఆర్
- రాహుల్.. మహిళలకు క్షమాపణ చెప్పు:హరీశ్



తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలన్నీ పూర్తిచేసి చూపించాం. రాష్ట్రంలోని మహిళలందరి బ్యాంకు ఖాతాల్లో ప్రతి నెలా రూ.2500 ప్రభుత్వం జమ చేస్తున్నది. ఇట్ల ఏడాదికి ఒక్కో మహిళకు 30వేల రూపాయలు అందుతున్నయ్.

- నిర్మల్ బహిరంగ సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ నేతలది పూటకోమాట.. రోజుకో అబద్ధం! అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రారంభించిన గ్యారెంటీల గారడీని కాంగ్రెస్ నేతలు లోక్‌సభ ఎన్నికల ముంగిట కూడా కొనసాగిస్తున్నారు. 'హామీలన్నీ అమలు చేసేశాం.. చెప్పిందంతా పూర్తిచేశాం' అన్నట్టుగా కాంగ్రెస్ నేతలు, ప్రభుత్వ పెద్దలు మాట్లాడుతున్నారు. రైతుభరోసా చెల్లించేశామని ముఖ్యమంత్రి రేవంత్ చెప్తుంటే.. అసలు రాష్ట్రంలో కరెంటు కోతలే లేవని, నిరుద్యోగ భృతి హామీ అసలు తామివ్వనేలేదని డిప్యూటీ సీఎం భట్టి పేర్కొన్నారు. వందరోజుల్లో రుణమాఫీ చేస్తామని తామెక్కడా చెప్పలేదని రేవూరి ప్రకాశ్‌రెడ్డి వాదిస్తున్నారు. హామీల అమలుపై పూటకోసారి నాలుక మడతేస్తున్న కాంగ్రెస్ నాయకుల్లో ఇప్పుడు రాహుల్‌గాంధీ కూడా చేరారు. ఆదివారం జరిగిన నిర్మల్ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలనెలా రూ.2500 ఇప్పటికే అందిస్తున్నామని పచ్చి అబద్ధాన్ని ప్రజల సాక్షిగా ప్రకటించారు. › 10

# ఎవలకన్న వచ్చినయా?

## రాహుల్ ఇచ్చిండట.. మీకందినయా: కేసీఆర్ సూటి ప్రశ్న

### కాంగ్రెస్ గ్యారెంటీలకు అదే మంగళం

- ఉన్న స్కీములు నడపరు.. చెప్పినవీ ఇయ్యరు
- రైతుభరోసా లేదు.. రైతుబంధూ వెయ్యలేదు
- డిసెంబర్ 9న రుణమాఫీ అని మాటమార్చిండ్రు
- రోజుకో ఒట్టు పెడుతున్న సీఎంను నమ్మొచ్చా?
- జగిత్యాల రోడ్‌షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

### ఇది మర్లపడుతున్న తెలంగాణ

- ఐదు నెలల్లోనే తెలంగాణను ఆగం చేసిండ్రు
- కోల్పోయినదేందో ప్రజలు తెలుసుకుంటున్నరు
- ఎన్నికలెప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌దే గెలుపు
- వీణవంక ఆత్మీయ సదస్సులో కేసీఆర్ › 3

మహిళలకు 2500 ప్రతినెలా ఇస్తున్నమని రాహుల్‌గాంధీ నిర్మల్‌లో చెప్తున్నడు. మీకెవరికైనా వచ్చినయా? కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ రూ.లక్ష ఇస్తే, మేం తులం బంగారం కూడా ఇస్తమని కాంగ్రెస్ చెప్పింది. ఇచ్చిందా ఎవరికైనా? పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు బంద్ అయ్యింది? విదేశాల్లో చదువు కోసం 20 లక్షల స్కాలర్‌షిప్ ఇస్తే.. దాన్నీ బంద్ పెట్టిండ్రు. కేసీ ఆర్ కిట్ ఇస్తున్నరా? సీఎంఆర్ఎఫ్ వస్తున్నదా? వాళ్లు చెప్పిన గ్యారెంటీలను వాళ్లే అమలు చేయరు. ఇప్పటికే ఉన్న కేసీఆర్ పథకాలనూ నడుపుడు వీళ్లకు శాతకాదు.

- జగిత్యాలలో కేసీఆర్

హైదరాబాద్, మే 5 (నమస్తే తెలంగాణ): నిర్మల్ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ మహిళలకు రూ. 2500 ఇస్తున్నట్టు చెప్పారని, మరి జగిత్యాలలో ఎవరికైనా వచ్చాయా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. స్పందించిన ప్రజలు తమకు రాలేదని సమాధానమిచ్చారు. కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ రూ.లక్ష ఇస్తే, తాము తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. 'మరి ఎవరికైనా తులం బంగారం వచ్చిందా?' అని ప్రశ్నించగా.. 'లేదు.. లేదు' అని ప్రజల నుంచి సమాధానం వచ్చింది. విద్యార్థులు విదేశాల్లో చదువుకొనేందుకు తాము రూ.20 లక్షల స్కాలర్‌షిప్ ఇస్తే, ఈ ప్రభుత్వం దానిని కూడా బంద్‌పెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు దవాఖానల పాలవుతున్నారని తెలిపారు. కేసీఆర్ కిట్, సీఎంఆర్ఎఫ్ వస్తున్నయా? అని కేసీఆర్ ప్రశ్నించగా, రాలేదని జనం బదులిచ్చారు. బస్సుయాత్రలో భాగంగా › 2వ పేజీలో

## కార్యకర్తపై చేయి చేసుకున్న డీకే శివకుమార్

భుజంపై చెయ్యి వేసినందుకు చెంపదెబ్బ › 7



## ఓయూలో నీటి కొరత, కరెంట్ కోత నిజమే

- ముఖ్యమంత్రి రేవంత్ ముందే ఎంపీ అభ్యర్థి దానం అంగీకారం
- అభ్యంతరం తెలుపని సీఎం › 10
- సర్కారు దాచినా దాగని నిజం

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు
12 గుడ్ల రిటైల్ ధర ₹ 62
ఫారం దగ్గర లైవ్ బర్డ్ 133
డ్రస్డ్ స్కిన్‌తో 225
రిటైల్ లైవ్ బర్డ్ 155
స్కిన్‌లెస్ 256
Conditions Apply

# చెరువుల పునరుద్ధరణలో తెలంగాణ భేష్

- తమిళనాడు 50 ఏండ్లలో చేసిన ఖర్చు తెలంగాణ రాష్ట్రం పదేండ్లలోనే చేసింది
- తమిళనాడు జియోగ్రఫీ నిపుణుల కితాబు
- 'ద్రవిడియన్ ఇన్‌సైట్స్' ప్రకటనను ఖండించి తెలంగాణ కృషికి జేజేలు › 10
- ఆలోచనను ఆచరణలోకి మార్చిన కేసీఆర్
- పథకంతో పదేండ్లుగా అద్భుత ఫలితాలు
- గణనీయంగా పెరిగిన భూగర్భ జలాలు
- మారిన తెలంగాణ గ్రామీణ ముఖచిత్రం



## నీట్ కటాఫ్ తగ్గే అవకాశం

- ఫిజిక్స్ ప్రశ్నలు కాస్త కఠినం.. టాప్ ర్యాంకులకదే ప్రామాణికం
- కెమిస్ట్రీ, బయాలజీ సులభం › 9
- సజావుగా నీట్ యూజీ పరీక్ష

## నీట్ పీజీలో 'సెక్షన్-టైమ్' › 13

- ఫార్మాట్‌ను మార్చిన ఎన్‌బీఈఎంఎస్
- సెక్షన్ల వారీగా సమయం కేటాయింపు
- పలు ఇతర ప్రవేశ పరీక్షలకూ అమలు

# వరికి 'బోనస్' ఉరి!

## సాగును నియంత్రించేందుకు సర్కారు యోచన



- సాగు పెరిగితే సర్కారుకు సమస్యే
- బోనస్, కరెంట్, సాగునీళ్ల నుంచి తప్పించుకునేందుకు కొత్త ఎత్తుగడ!
- కొనుగోళ్లు, మద్దతు ధరా కారణమే
- వరిని తగ్గించి, ఇతర పంటల సాగును పెంచే యోచన

హైదరాబాద్, మే 5 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ శాఖలో ఇటీవల వరుసగా జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే వరిసాగు విస్తీర్ణం తగ్గింపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తున్నది. ఇటీవల నిర్వహించిన సమీక్షలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 75 శాతం విస్తీర్ణంలో మూడు పంటలు మాత్రమే సాగవుతున్నాయి. ఇతర పంటల సాగుపెంచి వాటికి కూడా మద్దతు ధర ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని మంత్రి పేర్కొన్నారు. ఇతర పంటల సాగుపెంచితే ఆ మేరకు మెజార్టీ పంటల విస్తీర్ణం తగ్గించాల్సి ఉంటుంది. అంతే కాదు, ఇతర పంటల సాగు పెంచడం ద్వారా వరికి ఇచ్చే బోనస్ నుంచి తప్పించుకోవచ్చన్న › 9వ పేజీలో

# తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్

- కోట్ల రూపాయలు వసూలు చేసి ఢిల్లీకి..
- మజ్లిస్ అంటే కాంగ్రెస్‌కు భయం
- నిజాం షుగర్స్‌ను మూయించిందే కాంగ్రెస్
- మార్ఫింగ్ వీడియో చేయించిందే సీఎం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజం



ఆసిఫాబాద్/ వినాయక్‌నగర్ (నిజామాబాద్), మే 5 : తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్‌ఆర్ (రాహుల్/రేవంత్)ట్యాక్స్ విధిస్తున్నదని, రాష్ట్రంలో కోట్ల రూపాయల ట్యాక్స్‌లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. ఆదివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన వికాస సంకల్ప యాత్ర, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన 'ఇందూరు విశాల జనసభ'లో ఆయన మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నీ స్కాములే ఉంటాయని చెప్పారు. కాంగ్రెస్ కాలంలో రోజూ బాంబు దాడులు జరిగేవని, ఇప్పుడా పరిస్థితి లేదని, ప్రశాంతంగా ఉందన్నారు. మజ్లిస్, ఒవైసీ అంటే కాంగ్రెస్‌కు భయమని, › 10వ పేజీలో



# ఐదు రోజులు వర్ష సూచన

### రాష్ట్రంలో చల్లబడిన వాతావరణం

- వివిధ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు
- నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో గాలివాన
- పిడుగుపాటుకు ముగ్గురు దుర్మరణం › 8
- మరోవైపు వడదెబ్బకు 19 మంది మృతి
- వెల్గటూర్‌లో 47.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత

## తెగుళ్లను విశ్లేషించే మొబైల్ యాప్

- ప్లాంటిక్స్‌తో కలిసి రూపొందించిన ఇక్రిశాట్ › 8
- వ్యవసాయ సమస్యలకు సత్వర పరిష్కారం